Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............

ఒకనితో వాజ్యమాడి వానిని పాడుచేయుటయు ప్రభువు మెచ్చు కార్యములు కావు. విలా 3:36

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :

**Editor & Publisher:**
Bro. Isaac E. Kusuma
Malikipuram-533 253
E.G.Dist., A.P., India

**Founder&President:**
A.O.T.L.E-India
Marriage Registrar
www.aotle-india.org

E-Mail : satyamunakaiporatam@gmail.com
E-Mail : isaacekusuma@gmail.com
Phone : 98493 85038
Free Phone : 92989 03470

VOLUME : 14 ADAR1-ADAR2 5773 (MARCH 2013) PAGES:4 ISSUE 175

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# దేవుని ప్రణాళికలో ఉన్నది క్రైస్తవులా? ఇశ్రాయేలీయులా?







ప్రియ క్రైస్తవ జనాంగమా! పరమతండ్రియైన యావె నామమున మీకందరికీ షలోం (సమాధాము కలుగునుగాక)

– పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడుట (యూదా 3) అంటే : ఆది అపోస్తలులు అంటే మొదటి శతాబ్దములోని యషువ మెస్సీయ మరియు ఆయన శిష్యులు బోధించిన బోధను గూర్చి పోరాడుట అని అర్థము. యషువ మెస్సీయ మన మాదిరి, ఆయన ఈ భూమిమీద $33^{1/2}$ సంIIలు జీవించి $3^{1/2}$ సంIIలు సేవ చేసి మనకు అనేక విషయములు మాదిరి చూపించి అలా జీవించమని చెప్పి మనకు మాదిరి ఉంచి వెళ్ళాడు.

1పేతురు 2:21 మెస్సీయ కూడా మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను.

యోహాను 13:14,15 కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.

ప్రపంచంలోని ఏ బోధకుడు "యషువ మెస్సీయ"తో సాటికాడు. గనుక ఆయననే మనమంతా అనుసరించాలి, అనుకరించాలి. అదే అపోస్తలుడైన సౌలు మాట్లాడుతూ నేను మెస్సీయను పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడచుకొనుడి అని 1కొరింథీ 11:1లో వ్రాస్తున్నాడు. అంతేకాదు నాకు ఎవరూ ఏమీ నేర్పలేదు యషువ మెస్సీయ బయలుపరచి నేర్పించాడని గలతీ 1:11-13లో వ్రాస్తున్నాడు. యషువ మెస్సీయ కూడా తన వద్ద నేర్చుకోమని ప్రజలకు బోధించాడు.

మత్తయి 11:28,29,30 : ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నది అని అంటున్నాడు. గనుక యావత్ ప్రపంచములోని ప్రజలంతా ఆయన యొద్ద నేర్చుకోవాలి. ఆయన బోధలను నేర్చుకోవాలంటే ఆయన పంపిన పరిశుద్ధాత్మను ముందు పొందాలి, తరువాత ఆయన శిష్యుల మాదిరిని వెంబడించాలి. అప్పుడే యషువ మెస్సీయ బోధలు అర్థం అవుతాయి. అది తెలిస్తే మనకు ఎవడూ బోధించనక్కరలేదు (1యోహాను 2:27). మనమే అనేకమందికి బోధించగలము. ఆయన ఆరోహణమైపోతూ 12 మంది శిష్యులను ప్రపంచానికి పంపించాడు. ఆ శిష్యుల బోధ ఏమిటో ప్రతీ మానవుడు తెలుసుకోవాలి. వాళ్ళు ఎలా నడిచారో, ఏమి బోధించారో వాళ్ళ అడుగుజాడలు ఎలా ఉన్నాయో అవి చాలా జాగ్రత్తగా గ్రహిస్తేనే సత్యమును గ్రహించగలము. లేకపోతే మోసపోవడం ఖాయం.

ఈనాడు "క్రైస్తవులం" లేక "క్రైస్తవబోధకులం" అని చెప్పుకుంటున్న వీరంతా అపోస్తలుల అనంతరం నుండీ మోసపోయిన బోధలలోకి పోయారు. వీరు నూటికి నూరు శాతం మోసపోయిన వారే: వీరికి యషువ మెస్సీయను గూర్చిన జ్ఞానము అసలు లేనేలేదు. క్రైస్తవులందరూ అపోస్తలుడైన సౌలు చెప్పినట్లు క్రూరమైన తోడేళ్ళను (అIIకార్య 20:29,30) వెంబడిస్తున్నారు. అందుకే వీళ్ళకి "సత్యము" తెలియడంలేదు.

2వ శతాబ్దంనుండి అన్యదేశంలో మెస్సీయను నమ్మినవారు సహితం ఆయన ఒరిజినల్ పేరును మానేసి ఈసోస్ క్రిస్టోస్ అనడం ప్రారంభించారు. ఆయన అడుగుజాడలైె షబ్బాత్‌ను పాటించడం మానేసి సూర్యారాధన దినమైన ఆదివారం ఆరాధించడం మొదలు పెట్టి దారి తొలగిపోయారు. లేఖనములు హెబ్రీభాషలో ఉండగా గ్రీకుభాషలోకి అంటే వాళ్ళ భాషలోకి తర్జుమాలు చేసుకుంటూ అనేక వాక్యములను తీసివేసి, వారికిష్టమైనవి కలిపేసి చెరిపివేసుకున్నారు. ఇలా అనేక శతాబ్దములు చీకటిలోనికి పోయిన వీరినుండి వచ్చినదే "క్రైస్తవమతం". ఇదే కేథలిక్ మిషన్. దాని నుండి వచ్చిన పిల్ల సంఘాలే లూథరన్, బాప్టిస్టు, పెంతెకోస్తు, ఫెలోషిప్ మొIIగు అన్ని డినామినేషన్లు. రోమన్ కథోలిక్స్‌ని కేథలిక్స్ అంటారు. దానినుండి బయటకు వచ్చిన ఈ శాఖలను ప్రొటెస్టెంట్స్ అంటారు. కాని వాస్తవంగా ఇద్దరూ ఒక్కటే: ఇద్దరి సిద్ధాంతములు ఒరిజినల్ లేఖనములతో పోలిస్తే తప్పే అవుతుంది.

| యషువ మెస్సీయ మాదిరి | కేథలిక్స్,ప్రొటెస్టెంట్స్ మాదిరి |
|---|---|
| – షబ్బాత్ ఆరాధన | – ఆదివారం ఆరాధన |
| – బాప్తీస్మం ముంచి యివ్వడం | – చిలకరింపు యివ్వడం |
| – బైబిలు పండుగలు చేస్తారు | – స్వంత పండుగలు చేస్తారు |
| – హెబ్రీ భాషకు ప్రాముఖ్యత | – గ్రీకు భాషకు ప్రాముఖ్యత |
| – దేవుడు ఒక్కడే అని నమ్ముట | – దేవుడంటే ముగ్గురు అని నమ్ముట |
| – డైరెక్టు హెబ్రీ నుండి తర్జుమా | – పేర్లు మార్చి తర్జుమాలు చేసుకున్నారు |
| – ధర్మశాస్త్రం ఉందంటారు | – ధర్మశాస్త్రం లేదంటారు |
| – యషువ మెస్సీయ వీరి హెడ్ | – డినామినేషన్ లీడర్స్ ఇక్కడ హెడ్స్ |
| – బైబిల్ క్యాలెండరు ఫాలో అవుతారు | – గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం నడుస్తారు |
| – ఇరుకు మార్గము (చిన్న మంద) | – విశాల మార్గము (పెద్ద మంద) |

– ఇలా అనేకమైన విషయాలలో దారి తప్పిపోయి నాశనమునకు నడిపించబడుచున్న సంఘమే క్రైస్తవ సంఘం. క్రిస్టియన్ లీడర్స్ అందరూ పచ్చి మోసం. సత్యము తెలిసినా ఎవరూ చెప్పరు, ఒకవేళ ఎవరైనా వీళ్ళని కాదని సత్యము చెప్పితే తట్టుకోలేరు. అందుకే సత్యసంబంధులకు అసత్యసంబంధులకు 2వ శతాబ్దం నుండి ఎన్నో గొడవలు, అల్లర్లు జరుగుతూ వచ్చాయి, వస్తున్నాయి, ఇవి భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయి. యషువ మెస్సీయ మరళా భూమి మీదకు వచ్చే వరకు ఇవి ఇలా కొనసాగుతూనే ఉంటాయి.

సత్యాన్వేషులు సత్యాన్ని గ్రహిస్తూ ఇరుకు మార్గములో ప్రవేశించి అనేకమైన బాధలు అనుభవిస్తూ పరలోకరాజ్యం చేరతారు. అసత్యబోధకులు ఈ భూమి మీద హాయిగా బ్రతుకుతూ తప్పుడు బోధలు చేసుకుంటూ చక్కగా నరకానికి సిద్ధపడుతుంటారు. గనుక ఇక్కడే అనగా భూమిమీదే నిజానిజాలు గ్రహించి పరలోక రాజ్యము నిమిత్తం నిర్ణయం తీసుకోవలసివుంది. పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ చాలా ఇరుకైన మార్గము. ఇది యరూషలేము బోధ. సత్యసువార్త యరూషలేము నుండి వచ్చింది. యెషయా 2:3, మత్తయి 28:16-20, అIIకార్య 13:44-48, ఈ వచనములన్నీ బైబిలు తీసి పూర్తిగా చదవండి. అప్పుడు మేము బోధించే బోధ ఏమిటో మీకు అర్థం కాగలదు.

ఈ సత్యసువార్త యషువ మెస్సీయ అధికారంతో, అపోస్తులులు యరూషలేము నుండి ప్రారంభించారు. ఆయన శిష్యులలో ఒకరైన తోమాగారు మొదటి శతాబ్దములోనే మన ఇండియా దేశమునకు వచ్చి సత్యసువార్తను ప్రకటించారు. తోమా గారికి ఈసోస్ క్రిస్టోస్ అనే గ్రీకు పేరు గాని, జీసస్ క్రైస్ట్ అనే ఇంగ్లీషు పేరు గాని, యేసుక్రీస్తు అనే తెలుగు పేరు గాని ఈసామస్సీ అనే హిందీ పేరు గాని తెలియదు. ఈ వేరొక నామములలో

(యోహాను 5:43) ఆయన సత్యసువార్తను ప్రకటించలేదు. కాని ఈ తప్పుడు పేర్లు తర్జుమాల రూపంలో సాతాను ప్రవేశపెట్టింది. ఈ విషయం "యషువ మెస్సీయ" ముందే చెప్పాడు. చదవండి

**"నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను; మీరు నన్ను అంగీకరింపరు; మరియొకడు తన నామమున వచ్చినయెడల వానిని అంగీకరింతురు" (యోహాను 5:43)**

| | |
|---|---|
| యషువ అంటే | యావె రక్షకుడు |
| ఈసోస్ అంటే | ? |
| జీసస్ అంటే | ? |
| యేసు అంటే | ? |
| ఈసా అంటే | ? |

ఈసోస్, జీసస్, యేసు, ఈసా అను నామములలో తండ్రి నామము ఏది? ప్రజలకు/క్రైస్తవులకు అర్థం అవుతుందా? ఆది అపోస్తలులు అనగా యషువ మెస్సీయ శిష్యులు ఆయన నామము నిమిత్తము ఎన్నో శ్రమలు, అవమానములు అనుభవించారు. చదవండి ఈ వాక్యములు అ॥కార్య 4:17,18, 5:40,41 ఆయన నామములో అనగా యషువ మెస్సీయ నామములో బాప్తీస్మము పొందమని ఆజ్ఞాపించారు : అ॥కార్య 2:38, అందరూ అదే నామములో బాప్తీస్మం పొందాలి. ఆది అపోస్తలులు బోధించిన మొదటి సమాజ పునాది. అ॥కార్య 2:38-41

మూడు వేలమంది ఆ రోజు అనగా పెంతెకోస్తు పండుగ దినమున యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందిరి. అపోస్తలుడైన పేతురు (కేఫా) యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొందవలెనని అన్యజనులకు ఆజ్ఞాపించెను. అ॥కార్య 10:44-48., మొత్తం ప్రపంచంలోని ఎవరైనా పరలోక రాజ్యం చేరాలంటే ఖచ్చితంగా "యషువ మెస్సీయ నామమున" బాప్తీస్మం పొందవలసినదే: ఎందుకంటే అదే ఆయన రక్షణ నామము అ॥కార్య 4:12 చదువుతారా!

**మరి ఎవనివలనను రక్షణ కలుగదు, ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.**

ఈ అ॥కార్యములు గ్రంథము మొదటి శతాబ్దంలో వ్రాయబడినది అప్పటికి అపోస్తలులకి తెలిసిన నామము ఏది? యషువ మెస్సీయ నామమే: తర్వాత ఈ నామమును మార్చివేస్తారని అపోస్తలులకు సహితం తెలుసు గనుకనే ఖండితముగా వ్రాసారు. మనుష్యులు యిచ్చిన పేర్లు "ఈసోస్ క్రిస్టోస్ (గ్రీకు), జీసస్ క్రైస్ట్ (ఇంగ్లీషు), యేసుక్రీస్తు (తెలుగు), ఈసామస్సీ (హిందీ), ఇవి మనుష్యులు తర్జుమా రూపంలో పెట్టిన నకిలీ పేర్లు: ఇందులో రక్షణ లేదు. గనుక క్రైస్తవులు ఎలా రక్షణ పొందినట్లు? ఆలోచించండి? మెస్సీయ కూడా చెప్పాడు గదా! వేరొక నామము (యోహాను 5:43)లో సాతానుగాడు వస్తాడని: ఇప్పుడు క్రైస్తవ డినామినేష్లు అన్నీ ఏ నామాలలో ఉన్నారు? ఒక్కసారి ఆలోచించండి. పైకి మాత్రము అదైనా-ఇదైనా ఒకటే అని సమర్థిస్తున్నారు. కానే కాదని గ్రహించండి. అదైనా-ఇదైనా ఒకటే అని సమర్థించే క్రైస్తవ బోధకులు "యషువ మెస్సీయ" నామమును బోధించేవారిపై ఎందుకు దుష్ ప్రచారము చేస్తున్నారు? "యషువ మెస్సీయ" నామమును దుర్బోధ అని ఎందుకు పుస్తకములలోను, పత్రికల్లోను వ్రాస్తున్నారు? నేటి క్రైస్తవ బోధకులలో ఆనాటి శాస్త్రులు, పరిసయ్యుల ఆత్మ ఉందని పరిశుద్ధాత్మ ఉన్నవారు గ్రహిస్తున్నారు. మిగతా వాళ్లెవరూ వీళ్లని గ్రహించలేకపోతున్నారు. ఈ వాక్యాలు చదవండి : మీకే తెలుస్తుంది.

మొదటి శతాబ్దములో ఈ నామమును (యషువ మెస్సీయ) బోధింపవద్దని బెదిరించారు, అ॥కార్య 4:17,18, 5:40 అపోస్తలులను పిలిపించి కొట్టి, అవమానపరచి, ఆజ్ఞాపించి పంపించారు. నేడు అనేకమంది క్రైస్తవబోధకులు "యషువ మెస్సీయ" నామమును బోధించువారి పట్ల అటులనే ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే అనేకమంది క్రైస్తవ బోధకులు "యషువ మెస్సీయ" నామముపై అనేక తప్పుడు పుస్తకాలు వ్రాసారు. అందులో ముఖ్యంగా "పరలోక రాజ్యం" అనేది ఒకటి. "సింహనాదం" అనేది మరొకటి. వీటిలో చెత్త తప్ప సరుకు లేదు. చెత్త అంటున్నాడేమిటి! అని ఆశ్చర్యపడుచున్నారా? "ధాన్యముతో చెత్తకు ఏమి సంబంధం? ఇదే యావె వాక్కు, నా మాట అగ్నివంటిది కాదా? యిర్మీయా 23:23. అందుకే "చెత్త" అంటున్నాను.

మొదటి శతాబ్దపు యషువ మెస్సీయ శిష్యులైన అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు "యషువ మెస్సీయ" నామమునే బోధించారు. కాదని నేటి క్రైస్తవ బోధకులు ఎవరైనా చెప్పగలరా? అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు, జయశాలులు, రెవరెండ్లు, రైట్ రెవరెండ్లు, ఆత్మజ్ఞానులు, దైవజ్ఞానులు, అని డప్పాలు కొట్టుకుంటున్న నేటి క్రైస్తవ బోధకుల బోధ, అపోస్తలుల బోధ వలె ఉన్నదా? ఆలోచించండి : వీళ్ళంతా ఎవరు? ఎవరి సంబంధులు? ఆలోచించండి.

– నేను ఈ 30 సం॥ల ఆత్మీయ జీవితంలో యషువ మెస్సీయ పరిచర్యలో ఎన్నో విషసర్పాలను (మత్తయి 23:33) చూసాను, ఎంతోమంది గుంటనక్కలను (వి॥వా 2:15, యెహెజ్కేలు 13:4) చూసాను, ఎన్నో క్రూరమైన తోడేళ్లను (అ॥కార్య 20:29,30) చూసాను, ఎన్నో ఎలుగుబంట్లను (1సమూ 17:34-37) చూసాను. ఎందరో కపట సహోదరులను (2కొరింథీ 11:26, గలతీ 2:4) చూసాను, ఎంతోమంది నమ్మక ద్రోహులను (మత్తయి 26:14-16) చూసాను. ఈ మధ్య కాలంలో సింహాలము అని చెప్పుకుంటున్న సింహపు తోలు కప్పుకున్న కుక్కలను చూస్తున్నాను. యివి BOUI (బౌ) BOUI (బౌ) అని మొరుగుతున్నాయి. సింహాలు గర్జించాలి గాని బౌ, బౌ అని మొరగడం ఏమిటి? అని నాకు అనుమానం వచ్చి వాటి బోధను పరిశీలించాను. అవి అపోస్తలుల కోవకు చెందిన సింహాలు కావని గ్రహించాను. సింహాలలో సాతాను సింహాలు యివి. యివి వాస్తవంగా గర్జించు సింహాలు (1పేతురు 5:8,9) కాని యూదా గోత్రపు సింహాలులా నటిస్తున్నాయి. స్కెవయను కుమారులు అపోస్తలుడైన సౌలును అనుకరిస్తున్నట్లు (అ॥కార్య 19:13-16) వీళ్ళు ఏదో పెద్ద ఆటుగాళ్ళు, పోటుగాళ్ళులా పనికిమాలిన దూషణకరమైన నోర్లు కలిగి (ప్రకటన 13:5,6) పరమతండ్రి నామమునకు వ్యతిరేకముగా మాట్లాడుచున్నారు. అందుకే ఈ సింహాలను వేటాడాలని నిర్ణయించుకున్నాను.

బొబ్బరించుకుంటూ వస్తున్న ఈ "బౌ" BOUI సింహాన్ని చూడండి. ఇతని మాటలు చూడండి. ఇతను ఒక సింహమట. ఇతని బొమ్మ పక్కన సింహాన్ని ఎలా వేసుకున్నాడో చూడండి. ఇతని పోజు చూడండి. ఇతని మాటలు చూడండి. ఇతను ఎలాంటి దైవసేవకుడో ఇతని మాటలను చదివి మీరే అర్థం చేసుకోండి. ఇతను నన్ను సవాల్ చేస్తున్నప్పుడు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంది గదా! అందుకే మీరంతా ఈ చర్చావేదికకు రండి. ఇతను రీసెంట్‌గా నాతో ఛాటింగ్ చేస్తూ వ్రాసిన మాటలలో యషువ మెస్సీయ నామమును ఉన్నతమైన నామముగా నమ్ముతాడట. ఇతని గురువైన పి.డి.ఎస్ దేవునికి పేరు లేదంటాడు. ఇతడేమో యషువ మెస్సీయ నామమును ఉన్నతమైన నామముగా నమ్ముతానంటాడు. వీళ్ళలోనే వీళ్ళకి ఇంత తేడాయా? ఇదిగో చూడండి అతడు వ్రాసిన మాటలు: షలోం బ్రదర్ అని కూడా వ్రాసాడు చూడండి:

Vijay Prasad Reddy's Confession On NAME

================================


Vijayprasadreddy Balabhadrapuram

tappakunda brother..israyeleeyula?massians..[kristavulu]?ane visayam meedane matladadam..meeru edyte yesuva messia antunaro aa namam na drustilo devuni kumaruni vunnatamyna namam..kadani nenu epudu anukonu..messia ani telugu biblelo kuda vundi..ayte nenu cheppedentante debate lo 45 mnts lo manam charchincha valasinadi adi kadu..messiani nammukunnaka manam israyeleyulama?kristavulama?asalu devudu erpatu chesukunnadi evarni? kna?shalom brother "

(Is this evidence not enough for us?)




– వాస్తవంగా చెప్పాలంటే ఈ విషయం విజయప్రసాద్‌రెడ్డికి సంబంధం లేనిది. "బౌ" స్టూడెంట్స్ మా "సత్యమునకై పోరాటం" ఫేస్‌బుక్ లో కామెంట్స్ చేయడం మొదలు పెట్టి వాళ్ళేదో పెద్ద ఘనులుగా, ఇతరులను తృణీకరిస్తూ మాట్లాడుతూ ఛాలెంజీలు చేస్తున్నారు. మాతో పోటీకి వస్తావా? నీకు దమ్ముంటే మా యూనివర్సిటీకి రారా, మా పి.డి.ఎస్‌తో తలపడరా, నీవు ఒక అమ్మకి ఒక అబ్బకి పుడితే రారా అంటూ సాతాను సవాళ్ళు (మత్తయి 5:3,6, 27:42) చేస్తున్నారు. ఫేస్‌బుక్‌లో ప్రతీ ఒక్కొక్కడు ఒకొక్క సింహం బొమ్మ వేసేసుకొని చాలా హడావుడి చేస్తున్నారు. (అప్పుడు మేము ఈ ప్రశ్నకి సమాధానం చెప్పమని అడిగాము)




ఇప్పటివరకు ఒక్కడు కూడా చెప్పలేదండి. వీళ్ళకి బైబిల్లో బేసిక్ ఎలిమెంట్స్ తెలియవు. మేము చెప్పాము. మీ పి.డి.ఎస్‌కి ఆది అపోస్తలుల బోధ మచ్చుకైనా తెలియదు. గనుక చెత్తకబుర్లు ఆపేసి సత్యాన్ని తెలుసుకోండి అని మంచిగా చెప్పాము. వినలేదు. పైగా ప్రతీవాడు ఏమీ తెలియకపోయినా గాని, ఎగిరెగిరి పడిపోతున్నారు. వాళ్ళకి సమాధానం తెలుసు. చెప్పారంటే దొరికి పడిపోతారు. అది మెస్సీయ గారు శాస్త్రులకు-పరిసయ్యులకు వేసిన ప్రశ్నలాంటిది (మత్తయి 21:23-27) అప్పుడు ఈ విజయప్రసాద్ రెడ్డి యిలా మా మీద వ్రాసి సవాల్ చేసాడు. ఈ ప్రశ్నకు సమాధానం రేపు మార్చి 15న డిబేట్/చర్చావేదిక మీద వాళ్ళు చెప్పవలసివుంది. ఏమి చెపుతారో చూద్దాం. వేచి చూడండి.

యషువ మెస్సీయ సమాజములను పాడుచేయు నక్కలను, గుంటనక్కలను, ఎలుగుబంట్లను, గొఱ్ఱెచర్మం ధరించుకున్న క్రూరమైన తోడేళ్ళను, ఆఖరికి సింహములు అని చెప్పుకుంటూ సత్యమును అంగీకరించని వారిని మేమెలా వదిలేస్తాము?

- సంసోను మీదికి బొబ్బరించుకుంటూ వచ్చింది ఒక సింహం............ న్యాయాధి 14:5,6
- దావీదు గొఱ్ఱెల మందలో నుండి గొఱ్ఱెను ఎత్తుకొని పోతున్న సింహం.. 1 సమూ 17:34-37
- మంచుకాలంలో బావిలో దాగియున్న సింహం............................2 సమూయేలు 23:20
- ఎవరిని మ్రింగుదుమా అని ఎదురుచూస్తున్న సింహం..................... 1 పేతురు 5:8
- సౌలుగారిని మ్రింగాలని చూసిన సింహం.................................2 తిమోతి 4:17

ఇవన్నీ పరమతండ్రి సింహాలు కావు. సాతాను సింహాలు. ఈ సాతాను సింహాలనన్నీ పరమతండ్రి బిడ్డలను నాశనం చేయాలని చూస్తుంటాయి. యూదా గోత్రపు సింహం అని డబ్బా కబుర్లు చెప్పే వీరు యూదా గోత్రపు సింహం పేరు "యషువ మెస్సీయ" అంటుంటే కాదు యేసుక్రీస్తు అంటారేమిటి? అప్పుడు వీళ్ళు ఏ రకం సింహాలు? సాతాను సింహాలే కదా!

యూదా గోత్రపు సింహపు శిష్యులు, అపోస్తలులు: అపోస్తలుల బోధననుసరించు సింహాలు కూడా ఉన్నాయి. ఈ సింహాలు ఎవరికీ వెనుక తిరుగవు. వారే ప్రపంచమంతా "యషువ మెస్సీయ" నామమును ప్రకటించిన అపోస్తలులు. చదవండి సామెతలు 30:30. "యషువ మెస్సీయ" అనే పేరు కేవలం ఇశ్రాయేలు దేశమునకే పరిమితమని అంటున్నారు. కాని చదవండి నిర్గమ 9:16 మరియు రోమా 9:17. భూలోకమందంతట ఆయన నామమును ప్రచురము చేయుటకే ఫరోను ఎన్నుకున్నాడు.

– ఒకసారి నేను విశాఖ జిల్లా పాడేరు వెళ్లినపుడు "సింహనాదం" అనే పుస్తకం ఒకాయన నాకు యిచ్చాడు. బ్రదర్, సింహం గర్జిస్తాది గాని నాదం చెయ్యదు, నాదం అనేది పాము మాట సర్పనాదం అంటారు, సింహగర్జన అంటారు గాని "సింహనాదం" అని అనరు. ఈ పేరు తప్పు. ఇక దీనిలో ఏముంటాది? అన్నాను. చదవండి అన్నాడు. చదివాను, చదివి చెత్త (యిర్మీయా 23:28) అన్నాను. అది మీలాంటి పురుగులకు ఆహారం కాని నాకు కాదు అన్నాను. చాలా బాధపడిపోయాడు. బాధపడడం వలన ఉపయోగం లేదు, బ్రతుకు మార్చుకోమని చెప్పాను.

యషువ మెస్సీయ ఇశ్రాయేలు-యూదా వారి కొరకు వాగ్దానం చేయబడిన మెస్సీయ. దానియేలు 9:25, ఎలోహీమైన యావె హెబ్రీయుల దేవుడు : నిర్గమ 3:18, 5:3, 7:16, 9:13, 10:3

ఇశ్రాయేలీయులు-యూదులు, ఇద్దరూ కలిసి 10+2=12 గోత్రాలు వారు మెస్సీయ కొరకు ఎదురు

చూస్తూ ఉన్నారు. రెండువేల సం॥రాల క్రిందట యషువ మెస్సీయ వారి కొరకు వచ్చాడు. వారి దేశంలోనే పుట్టాడు (లూకా 2:1-14), వారి ప్రజలలోనే పుట్టాడు (మత్తయి 1:18-25+లూకా 1:26-38) వారికొరకే వచ్చాడు. క్రొత్తనిబంధన కూడా ఇశ్రాయేలీయుది, యూదులదే: యిర్మీయా 31:31, హెబ్రీ 8:8. ఇశ్రాయేలీయులను (10గోత్రాలు)+యూదులను (2గోత్రాలు) వారిని సహజంగా యూదులు అని పిలుస్తారు, ఇశ్రాయేలీయులు అని కూడా పిలుస్తారు. వీరంతా మెస్సీయ కోసం ఎదురు చూస్తున్నారు. వారితోపాటు అన్యజనులు సహితం మెస్సీయ కోసం ఎదురు చూస్తున్నారు (యోహాను 4:25,26). అసలు ఇశ్రాయేలీయులకి-అన్యులకి ఉన్న సంబంధం ఏమిటి? అని పరిశీలిస్తే : నిర్గమ 12:37,38 ప్రకారం **"అనేకులైన అన్యజనుల సమూహము"** ఇశ్రాయేలుతో బయలుదేరినట్లు చూడగలం. ధర్మశాస్త్రము యివ్వబడినది కేవలం ఇశ్రాయేలీయులకే గాని అన్యులకు కాదు. అన్యులకు ధర్మశాస్త్రం లేదు. అన్యుల విధి, విధానాలు వేరు. ఇశ్రాయేలీయులు-అన్యులు కలిసి జీవనోపాధి చేయుచున్నప్పటికీ, వారికి-వీరికి అనేకములైన విషయములలో వ్యత్యాసము/తేడా/భేదము ఉంది.

పరమతండ్రియైన యావె మానవులందరికీ ఎలోహీం అయ్యినప్పటికీ, ఇశ్రాయేలు ప్రజలకు ప్రత్యేక ఎలోహీంగా, హెబ్రీయుల ఎలోహీంగానే చెప్పుకున్నాడు. నిర్గమ 3:18, 5:3, 7:16, 9:13, 10:3

| ఇశ్రాయేలీయులు | అన్యులు |
|---|---|
| 1. దేవుడు వీరివాడు | దేవుడు లేని వారు |
| 2. సున్నతి కలిగినవారు | సున్నతిలేనివారు |
| 3. ప్రతివిషయములోను అధికమే | దేనిలోను అధికం కాదు |
| 4. లేఖములు (ధర్మశాస్త్రం) వీరిది | లేఖనములు వీరికి లేవు |
| 5. పితరులు వీరివారు | పితరులు వీరివారు కారు |
| 6. మెస్సీయ వీరిలో పుట్టెను | మెస్సీయ వీరిలో పుట్టలేదు |
| 7. సర్వాధికారియైన దేవుడు | దేవుడు లేనివారు |
| 8. వీరు ఇశ్రాయేలీయులు | వీరు అన్యులు |
| 9. దత్తపుత్రత్వము వీరిది | దత్తపుత్రులు కారు |
| 10. ధర్మశాస్త్రము వీరిది | ధర్మశాస్త్రము లేదు |
| 11. నిబంధనలు వీరివి (పాత-క్రొత్త కూడా వీరివే) | నిబంధలు ఏమీలేవు |
| 12. వాగ్దానములు ఉన్నవి | వాగ్దానములు లేవు |
| 13. యాజకులు ఉన్నారు | వీరికి లేరు |
| 14. ఆచారాలు ఉన్నాయి | వీరికి లేవు |
| 15. ఇంకా ఎన్నో వీరికి కలవు | వీరికి అలాంటివి ఏమీ లేవు |
| రోమా 3:1,2, 9:4,5 | ఎఫెసీ 2:12 |

**ఇశ్రాయేలీయులకు - అన్యులకూ మధ్య ఉన్న ద్వేషం?**

- అన్యులు ఇశ్రాయేలీయులతో సహపౌరులు కారు........ ఎఫెస్సీ 2:12
- అన్యులు పరదేశులు........ ఎఫెస్సీ 2:12
- అన్యులు వాగ్దాన నిబంధనలు లేనివారు........ ఎఫెస్సీ 2:12
- అన్యులు నిరీక్షణ లేనివారు........ ఎఫెస్సీ 2:12
- అన్యులు లోకమందు ఎలోహీం లేనివారు........ ఎఫెస్సీ 2:12
- అన్యులు అంటే పాపులు........ గలతీ 2:16
- అన్యులు అంటే సహవాసమునకు అపాత్రులు........ అ॥కార్య 10:28
- అన్యులు అంటే అంటరాని వాళ్ళు........ అ॥కార్య 10:28
- అన్యులు అంటే కుక్కపిల్లలు........ మత్తయి 15:26
- అన్యులు అంటే యావె ఆలయంలోనికి కూడా నిషిద్ధమే........ అ॥కార్య 21:28
- అన్యులు ఇశ్రాయేలీయులతో వివాహానికి నిషిద్ధమే........ నెహెమ్యా 13:23-31
- అన్యులు అంటే ఇశ్రాయేలీయుల పండుగకు నిషిద్ధమే........ నిర్గమ 12:43,45
- అన్యులు అంటే ఇశ్రాయేలీయుల సాంగత్యానికి నిషిద్ధం........ యోహాను 4:9

ఇలాంటి హీనస్థితి కలిగిన అన్యులు ఎప్పటికీ ఇశ్రాయేలీయులతో సమానులు కారు. కాని: ఒకవేళ పరదేశి/అన్యుడు ఇశ్రాయేలీయులతో పండుగ ఆచరించదలిస్తే లేక ఇశ్రాయేలీయులవలె జీవించాలని అనుకుంటే సున్నతి పొంది, వారి సమాజములో కలవాలి. నిర్గమ 12:48,49 అప్పుడు ఇశ్రాయేలీయులకు-అన్యులకు ఒకే ధర్మశాస్త్రము కలిగి ఉంటారు. సంఖ్యా 9:14, 15:14,15,16, 29,30.

యషువ మెస్సీయ మొట్టమొదటిగా వచ్చింది ఇశ్రాయేలు వారి కొరకే (మత్తయి 10:5,6) మొదటి ప్రాధాన్యత యివ్వబడినది ఇశ్రాయేలు వారికే (మత్తయి 15:26)

అన్యులైన మనం గుర్తుంచుకోవలసింది ఏమంటే:

- లేఖనములు, ధర్మశాస్త్రం యూదులది........ రోమా 3:1-3
- రక్షకుడైన మెస్సీయ యూదుడు........ యోహాను 4:9
- రక్షణ యూదులలోనుండే వచ్చింది........ యోహాను 4:22
- క్రొత్తనిబంధన ఇశ్రాయేలీయులది+యూదులది........ యిర్మీయా 31:31
- మెస్సీయ యూదుల రాజు........ హెబ్రీ 8:8, మత్తయి 2:2, 27:11
- మెస్సీయ నజరేయుడు........ మత్తయి 2:23
- మెస్సీయ ధర్మశాస్త్రములో వ్రాయబడినవాడు........ యోహాను 1:45
- వాగ్దాన నిబంధనలు, నిరీక్షణ అన్నీ యూదులకే........ ఎఫెస్సీ 2:12, రోమా 9:4
- లోకమందు ఎలోహీం యూదులవాడే........ ఎఫెస్సీ 2:12
- మెస్సీయ వచ్చింది యూదుల కొరకే........ మత్తయి 10:5,6
- పిల్లల రొట్టె యూదుల కొరకే........ మత్తయి 15:26
- మెస్సీయ స్వకీయుల యొద్దకే వచ్చాడు........ యోహాను 1:11
- మెస్సీయ కోసం ఎదురు చూచినవారు యూదులే........ యోహాను 4:25

యెరూషలేము సమాజమునకు గొప్ప హింస కలిగినప్పుడు వారంతా చెదరిపోగా, అపోస్తలులు ఇతర ప్రదేశములైన అన్యజనులకు సువార్త ప్రకటిస్తున్నప్పుడు సమరయులు మెస్సీయను అంగీకరించి బాప్తీస్మములు పొందారు అ॥కార్య 8:1-25

యషువ మెస్సీయ చెప్పినట్లుగా యూదులలోనుండి రక్షణ, సువార్త అన్యజనులకు వ్యాపించడం మొదలైంది. అ॥కార్య 10:46-48, 11:18., యూదులతో సమానవరం అన్యజనులకు యివ్వబడినదని (అ॥కార్య 10:46, 11:15-18, 15:8,9) అపోస్తలులు గ్రహించారు. అప్పటినుండి అన్యజనులలోని వారైన లూకా, తీతు, మొ॥గు వారు సమాజములకు కాపరులైనారు. యెషయా 56:3-8లోని మాటలు నెరవేర్పుగా ఈనాడు అనేకమంది అన్యజనులలోని వారు లేవీయులవలె బోధకులై విశ్రాంతిదినమును ఆచరిస్తూ యషువ మెస్సీయను నమ్మిన మెస్సీయానిక్ యూదులతో సమానులయ్యారు. ఇది నిజమైన సమాజక్రమము.

- యషువ మెస్సీయ పరిచర్యలో కూడా కొంతమంది అన్యులు మారి యషువ మెస్సీయను వెంబడించారు.

ఉదా : 1. కనానుస్త్రీ (అన్యురాలు) పిల్లలరొట్టె (యూదులది) ఆమె పొందుకున్నది మత్తయి 15:21-28
2. సుంకరి (అన్యుడు) ప్రార్థన విన్న ఎలోహీం లూకా 18:9-14
3. జక్కయ్య (అన్యుడు) లూకా 19:1-10)
4. 10మంది కుష్ఠరోగులలో ఒకడు లూకా 17:17,18

**యషువ మెస్సీయ యూదులకు అన్యులకు సమాధానకర్త:**

- యషువ మెస్సీయ యూదులకు-అన్యులకు సమాధానకర్తగా వచ్చి వారికినీ-వీరికినీ ఉండిన ద్వేషమును అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమను గోడను పడగొట్టి ఉభయులను ఐక్యము చేసెనని ఎఫెస్సీ 2:11-22 చెపుతుంది.
- సున్నతితో సంబంధంలేని రీతిగా అన్యజనులపైయున్న ఋణభారపు పత్రమును మెస్సీయ కొట్టివేసి ఆయనలో జీవింపజేసెనని కొలస్సీ 2:11-15 చెపుతుంది.
- అన్యజనులకు సున్నతి అవసరం లేదని, భారమైనకాడిని వారిపై మోపవద్దని అపోస్తలులు బోధించారు అ॥కార్య 15:1-35
- అన్నిటికంటే విలువైన మర్మము ఏమంటే రోమా 11:13-36 అన్యజనులమైన మనలను ఇశ్రాయేలుతో అంటుకట్టాడు. గనుకనే ఇశ్రాయేలు సారం మనము అనుభవిస్తున్నాము. అందువలననే ఇశ్రాయేలును మనం వెంబడించవలసిన వారమైయున్నాము.
- ఇశ్రాయేలీయులు-అన్యులు కలిసే విశ్రాంతిదినమున ఆరాధనకు కూడియున్నారని అ॥కార్య 13:42,44 వచనములు ఋజువుచేస్తున్నవి.
- యూదులు కఠినపర్చబడినవారై పెండ్లివిందుకు రాలేదు గనుక వారి విందులో మనం ఆహ్వానితులమయ్యాం గనుక మనం తినవలసిన ఆహారము ఇశ్రాయేలీయులదే మత్తయి 22:1-10
- ఈ దొడ్డి గొఱ్ఱెలు గాక (ఇశ్రాయేలీయులు) వేరొక దొడ్డి గొఱ్ఱెలును కలవు (అన్యులు). వాటిని, వీటిని కలిపి మంద ఒకటిగా చేస్తానని మెస్సీయ చెప్పలేదా? యోహాను 10:16 చదవండి.
- యూదులకును-అన్యులకును సమానవరం అనుగ్రహించాడు అ॥కార్య 11:12,15,17,18, అ॥కార్య 10:45-48.,
- అన్యులైన మనకు రక్షణ యూదులలోనుండే వచ్చినది యోహాను 4:22
- కఠినాత్ములైన యూదుల దగ్గరనుండి ఆయన రాజ్యం తీసివేసి మనకు యిచ్చాడు. మత్తయి 21:44-44, అ॥కార్య 13:46, అ॥కార్య 18:6
- పరలోకరాజ్యం చేరాలంటే మోషె ప్రవక్తల మాటలు వినాలి. లూకా 16:19-31
- అందుకే పదేసిమంది అన్యజనులు యొక యూదుని చెంగు పట్టుకొని-దేవుడు మీకు తోడుగా ఉన్నాడను సంగతి మాకు వినబడినది గనుక మేము మీతో కూడా వత్తుమని, ప్రపంచంలోని అన్ని అన్యదేశములలోని ప్రజలు యూదుల ఎలోహీం అయిన "యషువ మెస్సీయ" చెంగుపట్టుకున్నారు. ఇది సర్వసత్యం. జెకర్యా 8:23 చదవండి.

**ఇశ్రాయేలీయులు ఒలీవచెట్టు అన్యులు అడవి ఒలీవ చెట్టు: రోమా 11:13-36**

అన్యజనులగు మీతో నేను మాటలాడుచున్నాను నేను అన్యజనులకు అపోస్తలుడనై యున్నాను: అయితే కొమ్మలలో కొన్ని విరిచివేయబడి అడవి ఒలీవకొమ్మవైయున్న నీవు వాటి మధ్యన అంటుకట్టబడి ఒలీవచెట్టుయొక్క సారవంతమైన వేరులో వాటితో కలిసి పాలుపొందిన యెడల ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము. నీవు అతిశయించితివా వేరు నిన్ను భరించుచున్నది గాని నీవు వేరును భరించుటలేదు.....సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమి అనుకొనకుండునట్లు ఈ మర్మము మీరు తెలుసుకొనగోరుచున్నాను. అదేమనగా అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు ఇశ్రాయేలునకు కఠినమనస్సు కొంతమట్టుకు కలిగెను. విమోచకుడు సీయోనులోనుండి వచ్చి యాకోబులోనుండి భక్తిహీనతను తొలగించును. నేను వారి పాపములను పరిహరించినప్పుడు నా వలన వారికి కలుగు నిబంధన ఇదియే అని వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరు రక్షింపబడుదురు.

**మానవ పద్ధతులు, డినామినేషన్ రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నడుచువారు పరలోకరాజ్యమునకు వారసులు కారు.**

1. మనుష్యుల ఆజ్ఞలు పద్ధతులు ........ (కొలస్సీ 2:20)
2. మనుష్యుల కట్టడలు ........ (తీతు 1:14)
3. మనుష్యులు కల్పించిన పద్ధతులు........ (మత్తయి 15:9)
4. మనుష్యుల సంగతులు ఆలోచించువారు........ (మత్తయి 16:23)
5. మనుష్యుల నిందలకు భయపడువారు ........ (యెషయా 5:17)
6. మనుష్యులకు భయపడేవారు ........ (యెషయా 51:12)
7. మానవ భయభక్తులు గలవారు ........ (యెషయా 29:13)
8. మానవ కట్టడలు అనుసరించేవారు ........ (మీకా 6:16)
9. మానవ పద్ధతులు అనుసరించేవారు ........ (హోషేయ 5:11)
10. సమాజానికి భయపడేవారు ........ (యోహాను 12:42)
11. ప్రజల వెలివేతలకు భయపడువారు ........ (యెషయా 8:12)
12. మహా సమూహమునకు భయపడువారు ........ (యోబు 31:34)
13. శోధనలకు, శ్రమలకు, హింసలకు భయపడువారు........ (మార్కు 4:17)
14. పిరికివారై భయపడి కృంగువారు ........ (ద్వితీ 20:1-9)
15. పనికిమాలిన వారిని వెంబడించువారు ........ (2సమూ 20:1,2)
16. లాభం కోసం, కేవలం తిండి కోసం నమ్ముకొనేవారు ........ (యోహాను 6:26,27)
17. పదవులకోసం, పొలాల కోసం ప్రాకులాడేవారు........ (మత్తయి 23:23)
18. సెంటిమెంట్స్ కలిగినవారు........ (మత్తయి 8:21,22)
19. న్యాయ సభలకు, చెరసాలకు భయపడువారు ........ (లూకా 21:22)
20. ఐహిక విచారం వల్ల అణచివేయబడినవారు........ (మార్కు 4:19)

పరలోకమునకు అర్హులు కారు. కావున లేఖనములను పరిశీలించి, పరిశోధించి (అ॥కార్య 17:11) సత్యమును గ్రహించవలసిన బాధ్యత ప్రతీ వ్యక్తికి ఉన్నది. మానవ కల్పిత బోధలు బోధించువారు కొన్ని సార్లు బైబిలు నుండే వాక్యములు చూపిస్తారు. కాని అవి సంపూర్ణమైన అర్థము నియ్యవు. అక్షరజ్ఞానము వేరు ఆత్మజ్ఞానము వేరు. వాక్యము సత్యము. వాక్య సారాంశము సత్యము. గనుక చాలా జాగరూకతతో వాక్యమును ధ్యానించి పరిశీలించవలసియున్నది. మీ అనుమానాలు, సందేహాలు మాకు వ్రాయండి. మానవకల్పిత బోధలనుండి బయటకురండి, సత్యమును గ్రహించండి.

**గమనిక: "కాబట్టి మీలో ఎవరి నాశనము విషయమైనను నేను దోషినికానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను ఎలోహీం సంకల్పమంతయు మీకు తెలుపకుండా నేనేమియు దాచుకొనలేదు" అ॥కార్య 20:26,27.**

**జాగ్రత్త : "మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల పాపమునకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును" హెబ్రీ 10:26,27. గనుక జాగ్రత్త.**

"మీకు సంపూర్ణమైన సత్యమును గూర్చిన వివరణ కావలసినచో, సత్యాన్వేషులైన మీకొరకు తెలుగులోను, ఇంగ్లీషులోను ఒక మంచి వెబ్‌సైటును మేము పెట్టుట జరిగినది. దయతో మీరు మన వెబ్‌సైట్ **(www.aotle-India.org)** ను దర్శించండి అందులో అనేకమైన వర్తమానములు మీ కొరకై పొందుపరచాము"

**"ఆత్మ సమాజములతో చెప్పుచున్న మాట చెవిగలవారు వినునుగాక" ప్రకటన 2:7**

# క్రైస్తవులను మీరును పాతనిబంధన పాటించుచున్నారు గదా!

విశ్రాంతిదినము (షబ్బాత్) అనేసరికి వెంటనే అది పాతనిబంధన అనడం క్రైస్తవులకు పరిపాటి అయ్యిపోయింది. కాని వాస్తవానికి క్రైస్తవబోధకులు అందరూ పాతనిబంధననే అనుసరిస్తున్నారు. పాతనిబంధనలోని విషయాలే చాలావరకూ పాటిస్తున్నారు. పాతనిబంధనలో చెప్పినవే కాపీ చేసి బ్రతుకుతున్నారు. కాదనడానికి వీలుకాని ఆధారములు నేను చూపిస్తున్నాను చూడండి.

1. పాతనిబంధన ప్రకారం పాపం పోవాలంటే రక్తమే దానికి పరిహారం. పాపములన్నీ కూడా రక్త ప్రోక్షణవలనే పోయినవి. అదే నమూనాను అనుసరించి మెస్సీయ రక్తము ద్వారా పాపములను పోగొట్టుకొనుచున్నారు. అది పాతనిబంధనలోని నియమమే గదా!
   నిర్గమ 24:5-9, హెబ్రీ 9:22, 1యోహాను 1:7
2. క్రైస్తవ బోధకులందరూ మారుమనస్సు పొందమని బోధలు చేస్తున్నారు. ఇదీ పాతనిబంధనలోని నియమమే కదా! ఆదికాండం నుండి మలాకీ గ్రంథం వరకూ చూస్తే మనుష్యులను మారుమనస్సు పొందమని పరమతండ్రి ఆజ్ఞాపించలేదా? అదీ పాతనిబంధన బోధయే గదా! యోనా నీనెవె పట్టణమునకు మారుమనస్సునుగూర్చి బోధించలేదా?
3. క్రైస్తవ బోధకులందరూ బాప్తిస్మం పొందమని బోధిస్తున్నారు. అసలు బాప్తీస్మానికి మూలము ఎక్కడ? 1కొరింథీ 10:2 చదవండి. బాప్తీస్మము కూడా పాతనిబంధన నియమమే కాదా! విశ్రాంతిదినము పాటించడమే పాతనిబంధన నియమమా? మరి బాప్తీస్మం పొందడం పాతనిబంధన నియమము కాదా? ఏమి పిచ్చి క్రైస్తవబోధకులు వీరంతా!
4. ఆరు దినములు పనిచేసి ఏడవదినము విశ్రమించుట పాతనిబంధన నియమము (నిర్గమ 20:9, లూకా 13:14)అయితే మరి మీరు చేస్తున్న పని ఏమిటి? సోమవారం నుండి శనివారం వరకూ ఆరు దినములు పనులు చేసుకుంటూ, ఉద్యోగములు చేసుకుంటూ వారమునకు ఒక్క దినమున ఆరాధనకు కూడుట పాతనిబంధన నియమము కాదా? ఇది అడిగితే ఆదివారం పాస్టరుగారు ఒకాయన ప్రతీదినము దేవాలయములో కూడుకున్నారని (అ॥కార్య 2:46) చూపించారు. సరే దానిని మీరు నమ్ముతారా? అని అడిగితే నమ్ముతాము అన్నారు. అలాగైతే మీరు ఆదివారం చర్చి తలుపులు ఎలా తెరుస్తు ఆరాధన చేస్తున్నారో అదే విధంగా సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారములు కూడా తెరిచి ఆరాధించండి అన్నాను. ఇక మీ విశ్వాసులు ఎవరూ పనులకు గాని ఉద్యోగాలకు గాని వెళ్లకూడదు, వెళ్లవలసిన అవసరత కూడా ఉండదు అన్నాను. దెబ్బతో నోరుమూసుకున్నాడు. ఇలాంటి కొన్ని కొన్ని వాక్యములు చూపించడానికేగాని ఆచరించడానికి పనికిరావు. గనుక మోసపోకండి.
5. పాతనిబంధన నియమము ప్రకారము ఇంటిపై పిట్టగోడ కట్టమన్నారు (ద్వితీ 22:8). మరి ఈనాడు క్రైస్తవులమని చెప్పుకునే వీరు, క్రొత్తనిబంధన భక్తులం అని చెప్పుకునే వీరు వీరి డాబాలకు పిట్టగోడలు ఎందుకు కడుతున్నారు? ఇది పాతనిబంధన నియమము కదా!
6. పాతనిబంధన నియమము ప్రకారము ఒక వ్యక్తి బహిర్భూమికి వెళ్లేటప్పుడు త్రొల్లిక తీసుకొని గొయ్యి త్రవ్వి అందులో కూర్చుని మలమును మట్టితో కప్పిపెట్టుమని చెప్పబడినది (ద్వితీ 23:12-14). మరి ఇప్పుడు అదే గొయ్యిని 10-15సం॥రాల వరకూ సరిపడేదానిలా సెప్టిక్ లావెట్రీ కడుతున్నారు. ఇది పాతనిబంధన నియమమే కాదా?
7. పాతనిబంధన నియమము ప్రకారము యూదులు లేక ఇశ్రాయేలీయులు అన్యులను వివాహమాడరాదు, వివాహమాడరు. మరి క్రొత్తనిబంధన భక్తులం అని చెప్పుకునే ఈ క్రైస్తవులు అన్యులను పెండ్లి చేసుకోవద్దని బోధించుటలేదా? విశ్వాసులు అవిశ్వాసులను పెండ్లి చేసుకోకూడదని చెప్పుటలేదా? బాప్తీస్మం తీసుకోకపోతే పెండ్లిండ్లు చేస్తున్నారా? ఇది పాతనిబంధన నియమము కాదా?
8. పాతనిబంధన నియమము ప్రకారం బహిష్ఠయైన స్త్రీని కూడరాదని వాక్యం వివరిస్తున్నది. అయితే క్రొత్తనిబంధన ప్రకారం బహిష్ఠయైన స్త్రీని కూడవచ్చునా? క్రైస్తవులందరూ అలాగే కూడుతున్నారా (లేదే?)మరి ఈ నియమము పాతనిబంధనలో కాక క్రొత్తనిబంధనలో ఉన్నదా?
9. వావివరుసలు పాతనిబంధనలోనే ఉన్నాయి (లేవీ 18:6-23). అమ్మ, అక్క, చెల్లి, పెద్దమ్మ, పిన్నమ్మ, మొ॥గు వావివరుసలు అన్నీ పాతనిబంధన నియమములోనే చెప్పబడినవి. మరి అవి ఈనాడు మనం పాటించుటలేదా? అంటే మనం పాతనిబంధన నియమములు అనుసరించుట లేదా?
10. ఆరాధన చేయడం అనునది పాతనిబంధన నియమములోనే చెప్పబడినది (యెహె 46:3,9) మరి క్రొత్తనిబంధన అని చెప్పుకునే క్రైస్తవులు ఆరాధన చేయుట పాతనిబంధన నియమమును బట్టేకదా! కాదా? అదే విధంగా పాస్టర్లు దశమభాగం తీసుకోవడం లేక వర్ధిల్లిన కొలదీ విశ్వాసుల దగ్గర తీసుకోవడం పాతనిబంధన నియమము కాదా?
11. పురిటాలుకు సంబంధించిన విధులు పాతనిబంధన నియమములోనే ఉన్నవి (లేవీ 12వ అధ్యాయం) భార్య ప్రసవవేదన సమయం వచ్చేసరికి అమ్మగారింటికి పంపించేసి 3నెలలు తర్వాత లేక 6నెలల తర్వాత తీసుకు తెచ్చుకోవడం పాతనిబంధన నియమము కాక క్రొత్తనిబంధన నియమమా? వెనుకటికి ఎవడో అన్నాడట "నేను మాంసం ముక్కలు తినను గాని దానిలో పులుసు మాత్రం తింటానని" అలాగుంది ఈ నామకార్థ క్రైస్తవుల, క్రైస్తవబోధకుల తంతు. అనుభవించేవి, కాపీ కొట్టేవి అన్నీ పాతనిబంధన నియమములు పైకి చెప్పేవి మాత్రం క్రొత్తనిబంధన మాటలు అంటూ వాళ్ళని వాళ్ళు మోసగించుకుంటున్నారు.
12. లా అండ్ ఆర్డర్ అంతా ధర్మశాస్త్రము మీదే ఆధారపడి ఉంది. ఇది తప్పు, ఇది ఒప్పు అని చెప్పగలుగుతున్నారంటే దానికి గల ఆధారం ధర్మశాస్త్రము మాత్రమే:ధర్మశాస్త్రము లేకపోతే:
    పాపమంటే తెలియదు............................................................................రోమా 4:15
    పాపము నిరూపించబడదు......................................................................రోమా 7:7,8
13. పాతనిబంధన నియమం ప్రకారం విగ్రహారాధన చేయరాదు అందుకే గదా క్రైస్తవ బోధకులు సిలువలు, ఫొటోలు తప్పుఅని బోధిస్తున్నారు
14. పాతనిబంధన నియమము ప్రకారం యౌవ్వన కాలమందే సేవకు రావాలి. (సంఖ్యా 4:3,23) అందుకే గదా క్రైస్తవ బోధకులు రిటైర్డ్ ఉద్యోగస్థులు తదితరులను దేవునిచే పిలువబడిన బోధకులు కారు అని అంటున్నారు, యౌవన కాలంలో దేవుని కాడిని-దేవుని సేవను చేయాలని ఇప్పటి పాస్టర్లు యౌవనస్థులను పురికొల్పుట పాతనిబంధన నియమమే గదా? వి॥వా 3:27
15. దీవెనలు శాపములు ద్వితీ 28అధ్యాయము పాతనిబంధన నియమములే గదా మరి ఈ క్రొత్తనిబంధన బోధకులు దీవించడం, శపించడము ఏమిటి? ఇది పాతనిబంధన నియమమే గదా? యషువ మెస్సీయ ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు రాలేదు (మత్తయి 5:17,18). నెరవేర్చి కొట్టివేసాడంటారు క్రైస్తవుల్లోని అబద్ధబోధకులు. ఒకతను అన్నాడు "విశ్రాంతిదినము మనుష్యులకొరకే గాని మనుష్యుడు విశ్రాంతిదినము కొరకు కాదు" అని (మార్కు 2:27,28) చూపించాడు. దీని అర్థమేమిటి అని అడిగితే విశ్రాంతిదినముతో మనుష్యులకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. సరే నీవు అన్న మాటకు కట్టుబడి ఉంటే ఈ వాక్యానికి అర్థం చెప్పమని 1కొరింథీ 11:9 చూపించాను. మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు. నీవు చూపించిన మార్కు 2:27 ప్రకారం 1కొరింథీ 11:9 వచనానికి నీవు అర్థం చెప్పగలిగితే విశ్రాంతిదినమునకు మనుష్యులకు ఎలాంటి సంబంధం ఉందో తేలిపోతాది అన్నాను. సమాధానం లేదు. కొంతమంది కొలస్సీ 2:16 చూపిస్తారు. దానికి మీరు 1తిమోతి 5:14 చూపంచి రెండు వాక్యములకు అర్థం చెప్పమని అడిగితే తేలిపోతాది. సాతాను వాక్యం చూపించి మోసగించగలడు. కాని పరమతండ్రి సంబంధులు జీవవాక్యం (ఫిలిప్పీ 2:16) కలిగివుంటారు. గనుక వారిని జయించగలరు.

యెహోవ సాక్షులు, క్రిస్టడెల్ఫియన్స్, దేవుని సంఘం, యావె సమాజం మొ॥గు వారు తండ్రి వేరు-కుమారుడు వేరు అని బోధిస్తు ఇద్దరికి సంబంధించిన వాక్యములు వ్రాసుకుని వాటితో వాదిస్తూ ఉంటారు. ఇది మరీ చండాలమైన వాదన. పూర్తి అక్షరానుసారమే గాని ఆత్మీయత కనిపించదు. వాళ్ళు చూపించిన రిఫరెన్సులనే నమ్మించాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఒకతను హెబ్రీ 1:1,2 చూపించి కుమారుని ద్వారా ప్రపంచాలను నిర్మించాడు అన్నాడు. ఆ కుమారుడే నిత్యుడగు తండ్రి అని యెషయా 9:6 చూపించాను.ఇద్దరు కలిసి సృష్టిని తయారుచేసారు అని ఆదికాండంలోని మనము-మనపోలిక మొ॥గు మాటలు చూపించాడు. కాని ఒక్కడే అని యోబు 9:8 చూపించాను. తండ్రి కుడిపార్శ్వమున కూర్చున్నాడని వాక్యం చూపించాడు, స్తెఫను ఆయనను కుడి పార్శ్వమున చూసాడని చెప్పాడు. కుడిపార్శ్వమున ఎడమపార్శ్వమున దూతలున్నారని (1రాజులు 22:19) ఆయన ఆరోహణుడై తేజోమయుడయ్యాడని (1తిమోతి 3:16) నేను చూపించాను. అంతే: నేను నమ్మను అన్నాడు. నీ నమ్మకముతో నాకు సంబంధం లేదు అన్నాను. నేను ఒక్కడనే నమ్ముతాను, నీవు ఇద్దరు కాకపోతే ముగ్గురని నమ్ము లేదా మూడువందల లేక మూడు వేల మంది అని నమ్ము నాకు అనవసరం అన్నాను. వాదములు ఇలాగే ఉంటాయి. కాని మర్మములు పరమతండ్రి ఆయన బిడ్డలకే బయలుపరుస్తాడు గాని అందరికీ కాదు (ఆమోసు 3:7, మత్తయి 13:11) ఇలాగైతే కలిసి ఉండడం కష్టం అన్నాడు. గోధుమలు-గురుగులు కలిసే ఉంటున్నాయి అన్నాను. ఎన్నో డినామినేషన్లు, మిషన్లు, గ్రూపులుగా ఉన్న క్రైస్తవులే కలిసి ఉంటున్నారు. ఇంట్లో ఎన్ని గొడవలు కలిగిన భార్య-భర్తలు కలిసే ఉంటున్నారు. నీ రక్తసంబంధులు, నీ బంధువులు, నీ అన్నదమ్ములు, నీ తండ్రి తల్లి తప్పుడు వాళ్ళయినా వాళ్లతో నీవు కలిసి ఉండడంలేదా? అని అడిగితే అది వేరు అన్నాడు. ఇక్కడ ప్రతీవాడు వాడి స్వార్థమునకు, వాడి స్వంత ఇష్టాన్ని నెరవేర్చుకోవడానికే గాని తండ్రి చిత్తమును చేయడానికి గాని గ్రహించడానికి గాని లేరు. గనుక సత్యమెరిగిన మనము అట్టి వదరుబోతుల నోర్లు మూయించవలసి యున్నది.

విశ్రాంతిదినము ఆచరించేవాళ్ళు క్రైస్తవులకు సమాధానం చెప్పడానికి భయపడాల్సిన పనిలేదు. ఎందుకంటే వాళ్లు కూడా పాతనిబంధన నియమములే అనేకము ఆచరిస్తున్నారు. నేను కేవలం మచ్చుకు కొన్ని మాత్రమే వ్రాసాను. 613 ఆజ్ఞాలు చదవండి. అందులో ఎన్ని ప్రపంచంలోని ప్రజలు ఆచరిస్తున్నారో పరిశీలనగా చదవండి. మీకే తెలుస్తుంది. విడాకులు తీసుకోకుండా పెండ్లిచేసుకోకూడదనేది కూడా పాతనిబంధన నియమమే. అలాంటివి అనేకమైనవి క్రైస్తవులు చేస్తున్నారు గనుక విశ్రాంతిదినం పాటించేవారిని పాతనిబంధన పాటిస్తున్నారనుట అవివేకము. అది క్రైస్తవుల బుద్ధిహీనత. కనుక వాక్యమెరిగిన మీరు వారికి వాక్యం ద్వారా బుద్ధిచెప్పండి. బుద్ధిచెప్పడం కూడా బోధలో ఒక భాగం (మత్తయి 3:7, 1థెస్స 5:14, 1కొరింథీ 10:11) షలోం...!

## ప్రపంచములోని అన్ని క్రైస్తవ మత-శాఖలవారికి

## ఒక చిన్న సింపుల్ బైబిల్ క్విజ్

**మొదటి శతాబ్దములోని మెస్సీయ శిష్యులు (ఆది అపోస్తులులు) ఏ నామమును రక్షణ నామముగా బోధించారు, ఏ నామములో బాప్తీస్మములు ఇచ్చారు?**

ఎ. యషువ మెస్సీయ................(మొదటి శతాబ్దం)

బి. ఈసోస్ క్రిస్టోస్.................(రెండవ శతాబ్దం)

సి. ఈసస్ క్రైస్ట్/జీసస్ క్రైస్ట్.......(17వ శతాబ్దం)

డి. యేసుక్రీస్తు/ఈసామసీ ......(18వ శతాబ్దం)

డినామినేషన్ భేదము చూపకుండా, మీరు నిజంగా సత్యాన్వేషులైతే : ఈ సింపుల్ బైబిల్ క్విజ్‌కు సమాధానం వ్రాయండి, సత్యాన్వేషులు కండి.

బ్రదర్; ఐజిక్ ఇ. కుసుమ, www.aotle-india.org

## ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. పుస్తకములు వ్రాయు సందర్భముగా మీ దశమభాగములను పంపించవలసి ఉన్నది. మన పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. మన పరిచర్య కొరకై ప్రార్థించండి.

| | | |
|---|---|---|
| Isaac E. Kusuma | Isaac E. Kusuma | Isaac E. Kusuma |
| Online AcNo.30961655735 | OnlineAcNo.10025001028 | Online AcNo.62128006892 |
| Bank Code 12696 | Bank Code 0361 | Bank Code 21219 |
| State Bank of India | Andhra Bank | State Bank of Hyderabad |
| Malikipuram-533 253 | Malikipuram-533 253 | Malikipuram-533 253 |
| E.G.Dist | E.G.Dist | E.G.Dist |

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved